

సుందరయ్య విగ్రహావిష్కరణ సందర్భంగా టౌనంతా అరుణ పతాకాలు ఇట్లే రెపరెప లాడుతున్నాయి.

# సణుగుడు

* *చదువు చెప్పే అయ్యవార్లను చదువురాని వారా ఎంపిక చేసేది?*
* *జన్మభూమి నాణ్యాత నెల్లూరుకే పరిమితమా?*

మునిసిపాలిటిలో పనిచేసే టీచర్లను ఎంపిక చేసే బాధ్యత కౌన్సిలర్లతో కూడిన అపాయింట్ మెంట్ కమిటీకి అప్పగించింది ప్రభుత్వం. వ్రాత పరీక్షలు విద్యాశాఖ జరిపించినా, ఇంటర్వ్యూ జరిపే హక్కు మాత్రం వీరిదే. వీరి చేతిలో 10 మార్కు లుంటాయట.

టీచర్ ఉద్యోగం అంటే కనీస విద్యార్హత డిగ్రీ; పోస్ట్ గ్రాడ్యుయేట్లు సైతం చాలా మంది వుంటారు;

డోలేంద్ర

బిఇడిలు సరేసరి. కాని వీరిని ఇంటర్వ్యూ చేసి, వారి విద్యార్హతలు నిర్ణయించి, చదువు చెప్పే నైపుణ్యం గ్రహించి, అపాయింట్ మెంట్‌లు ఇవ్వబోతున్న కౌన్సిలర్లు మాత్రం – నిరక్షర కుక్షులు. పదవ తరగతో, ఇంటరో ఫెయిలైన ప్రజా ప్రతినిధులు చదువులు చెప్పే అయ్యవార్లను ఎంపిక చేయడం కంటే దౌర్భాగ్యం చదువుల తల్లికి వేరే వుంటుందా?

ఈ కమిటీలో – మాదాల శ్రీమన్నారాయణ, పిండి సురేష్, పిగిలం రంగయ్య, దేవరాజులు, రమమ్మ, బండి సునీత సభ్యులట. వీరిలో ఏ ఒక్కరైనా కనీసం డిగ్రీ వరకు చదివారా అన్నది సందేహమే. వారు అయ్యవార్లను ఎట్లా ఇంటర్వ్యూ చేస్తారో, ఏఏ ప్రశ్నలు అడుగుతారో చూడాలని నాకు మా చెడ్డ కుతూహలంగా వుంది! మీ ఇంటర్వ్యూలకు నన్నూ పిలవరూ!

* * *

జన్మభూమి పథకంలో జరిగే పనుల నాణ్యత పరిశీలింప జేయడానికి విజిలెన్స్ అధికార్లను, క్వాలిటీ కంట్రోలు సిబ్బందిని వినియోగించారు కలెక్టర్ గారు. కాని వారు ఒక్క నెల్లూరు టౌన్‌లో మాత్రం క్వాలిటీ చూస్తున్నారట. వారి దెబ్బకు భయపడి ఎక్కడి పనులక్కడే నిల్చిపోయాయి. స్పిన్నింగ్ మిల్ కాలనీలో ఒకేఒక రోడ్డు పని మాత్రం జరుగు తూంది. అందరూ అక్కడే కుర్చీలు వేసుకొని కూర్చుని కాలక్షేపం చేస్తున్నారు.

నాణ్యత పరీక్ష కేవలం నెల్లూరుకు పరిమితం చేయడం – మునిసిపల్ ఛైర్మన్ కాంగ్రెస్ వాది కాబట్టా? జిల్లాలో ఇంచు మించు ఇరవై కోట్ల విలువైన పనులు జరుగు తుంటే వాటి జోలికి ఎందుకు వెళ్లడం లేదు? అక్కడికి వెళ్తే తెలుగు ఎమ్మెల్యేలు తంతారనే భయమా?


**పశువుల మందులు**

అన్ని ప్రముఖ కంపెనీల పశువుల మందులు మా వద్ద లభించును.

**వివేకా మెడికల్స్**

16/1295/3, పొగతోట, నెల్లూరు, ఫోన్: 27691



**పామ్‌ఆయిల్, హైబ్రిడ్ మునగ, బొప్పాయి, మామిడి వగైరాలకు మంచి పొలం అమ్మబడును**

పొదలకూరుకు 2 కి.మీ. దూరంలో, కలువాయి రోడ్డులో 15 ఎకరములు ఒకే ప్లాటు మంచి నల్లరేగడి పొలం, కారు నేరుగా పొలంలోకి పోవును. కరెంటు లైను కలదు. డ్రిప్ ఇరిగేషన్‌కు చాలా అనువైనది.

ఎస్. శ్రీనివాసులు రెడ్డి, 24/1423, కృష్ణ మందిరం ప్రక్కన, రేబాల సుజాతమ్మ కాలనీ, దర్గామిట్ట, నెల్లూరు



**జమీన్‌రైతు**

**-- చందా చెల్లించండి --**

జమీన్‌రైతు చందా అందరు చందాదారులకు 31.3.97కి పూర్తయ్యింది. 1.4.97 నుండి సంవత్సర చందా దయచేసి వెంటనే చెల్లించి పత్రిక నిర్వహణకు సహాయపడ ప్రార్థన. పోయిన సంవత్సరం చందా బాకీ వున్నవారు కూడా ఈ సంవత్సరం చందాతో కలిపి పంపండి. చందా డ్రాఫ్ట్, ఎం.ఓ. ద్వారా చెల్లించవచ్చు. చెక్ పంపేవారు చందా నంబరు, చందాదారుని పేరు వివరాలతో చెక్కు కమీషన్ రూ.5/-లు కలిపి దయచేసి పంపి సహకరించండి

– మేనేజర్, జమీన్‌రైతు, నెల్లూరు – 524 004


## నెల్లూరు ముచ్చట్లు

6 వ పేజీ కొరవ

అధ్యక్షుడుగా ఎవరు వుండబోతారన్న సంగతి వూహించడం ఎవరి తరమూ కాదు. అది చిదంబర రహస్యం.

## కిడ్నీ ఆపరేషన్‌కు కోరమాండల్ సాయం

నాలుగైదు వారాల క్రితం జమీన్‌రైతులో ప్రచురితమైన రెండు కిడ్నీలూ చెడిపోయిన ఒక పేద బాలుడి ఆక్రందన వార్త చదివి – హైదరాబాదు నుంచి శ్రీ సికాకొల్లు చంద్రమోహన్ వెయ్యి రూపాయల విరాళం పంపారు. ఆయన కోరమాండల్ సిమెంట్స్ కంపెనీ మేనేజింగ్ డైరక్టరు. ప్రశంస నీయమైన మానవతా దృక్పథం ప్రదర్శించిన చంద్రమోహన్ గారిని అభినందిస్తున్నాం.

## ఇంటర్ లీకేజీలో నెల్లూరు కాలేజి పాత్ర?

రాష్ట్ర మంతటినీ ఒక కుదుపు కుదుపుతున్న ఇంటర్ పరీక్షా పత్రాల లీకేజి వ్యవహారంలో ఒక నెల్లూరు కోచింగ్ సెంటర్ ప్రమేయం కూడా వుందని సందేహిస్తున్నారు. ఈ లీకేజీకి సూత్రధారి అయిన రామబ్రహ్మం ముఖ్య మంత్రికి వ్రాసిన బహిరంగ లేఖలో నెల్లూరుకు చెందిన ఒక కాలేజి వారు సైతం తన దగ్గర పేపర్లు కొన్నారని; తనను ఈ రొంపిలోకి దింపింది వారేనని; అయితే పోలీసులు వారిని మాత్రం వదిలిపెట్టే స్తున్నారని ఆరోపించారు. అయితే ఆ కాలేజి ఏది అన్న విషయం మాత్రం చెప్పలేదు. దీనిపై విచారణ జరప డానికి వరంగల్ నుంచి ఇంటలిజెన్స్ ఎస్‌పి శ్రీ చంద్రమౌళి 13 తేది నెల్లూరు వచ్చారు. అన్ని కోచింగ్ సెంటర్ల అధినేతలనూ విచారించారు. కాని దొంగ లెవరనేది తెలినట్లు లేదు.

## నాగార్జున ఫైనాన్స్ అధినేత అరెస్ట్

నాగార్జున జియో గ్రూప్, రావూస్ ఇన్వెస్ట్ మెంట్‌ల పేరుతో అలివి మాలిన వడ్డీల ఆశ చూపించి; దాదాపు కోటి రూపాయల డిపాజిట్లు దండుకొని, జనానికి మొచేయి చూపించిన ఆ సంస్థల అధిపతి సర్వేపల్లి నాగార్జున రావును అరెస్ట్ చేసి, రిమాండుకు పంపారు. అతడి చేత డబ్బు తిరిగి ఇప్పించ డానికి పోలీస్ చాలా ప్రయత్నం చేసిందట. అది విఫలం కావడంతో అరెస్ట్ తప్పలేదు. అతడి కంపెనీ సిబ్బందిని మాత్రం వదిలి పెట్టేశారు.

## కాంగ్రెస్ కానుక

మొదటి పేజీ కొరవ

కాంగ్రెస్ పెద్దలను కొనేవారికి, కాంగ్రెస్ పదవులపై తమ పెత్తనం కావాలనుకునే వారికి నిజంగా పార్టీ పై శ్రద్ధ వుండి వుంటే, ఈ పరిస్థితి ఏర్పడదు. అక్కడ వేలు పెడితే తమ ఖజానా తరిగిపోతుందని పెద్దలను కొనే వారందరూ ముఖం చాటేసి, ఈ స్థానాన్ని చంద్రబాబుకు అప్పగించారు. అభ్యర్థిగా బాలనాగమ్మను ఎంపిక చేశారే తప్ప – ఒక్కరంటే ఒక్కరు ఆమెకు తమ సహకారం అందించడం లేదు; కనీసం ప్రచారానికి వెళ్లే వుద్దేశ్యం కూడా లేరు; వనరుల కల్పన సంగతి అనుకోవడం అనవసరం. జిల్లా కాంగ్రెస్ పెద్దలైతే – తమ ముఖం చూచి ఎవరైనా కాంగ్రెస్‌కు ఓటు చేస్తారేమో నని భయపడి – అటు వెళ్లడానికే జంకుతున్నారు. ఇది కాంగ్రెస్ దుస్థితి.

**సవరణ**

9.5.97 జమీన్‌రైతు 3వ పేజీ స్థలం అమ్మబడును ప్రకటనలో ఎం. వినోద్, లక్ష్మీపురం, ఫోన్:329152గా గమనించ ప్రార్థన.

– మేనేజరు


**ఇల్లు బాడుగకు యివ్వబడును**

నెల్లూరు బృందావనంలో తిక్కన టెలిఫోన్ భవన్ సమీపం ఫుడ్ కార్పొరేషన్ ఆఫీసుకు ఎదురుగా వున్న పెద్దయిల్లు ఆఫీసులకు గానీ, నివాసమునకు గానీ బాడుగకు యివ్వబడును. వివరములకు

ఫోన్ నెం: 328393 నెల్లూరు, 41626 కావలి



**స్త్రీల టానిక్ లోధ్ర**

బాధారహిత ఆరోగ్యమును స్త్రీలకు 90 సంవత్సరములుగా ఇచ్చుచున్నది.

స్త్రీలకు కలుగు అకాల బహిష్టు, ముట్టుకుట్టు, బుతురక్తం ఎక్కువ తక్కువగాపోవుట, నడుము నొప్పి, సంతానహీనత, గర్భకాలపు జబ్బులకు

ఉచిత వైద్య సలహా కొఱకై ఈ ప్రక్క చిరునామాతో సంప్రదించండి



తయారుచేయువారు:

**కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్**

రాయపేట, మద్రాసు – 600 014.

ఏజంట్లు : సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ – 1 – సికింద్రాబాద్

# SUPRAYOGA

**NARASIMHA KONDA, NELLORE RURAL, A.P.** RESIDENTIAL SCHOOL

PROMOTED BY THE MANAGEMENT OF Dr. C.V. RAMAN EDUCATIONAL INSTITUTES, NELLORE

## ADMISSION NOTICE

### (For Classes III to X, ICSE & State Syllabus)

In today's Competitive World the all round development of a child is very essential, as the theory of 'SURVIVAL OF THE FITTEST' holds good.

To cater to the needs of the burgeoning trend, SUPRAYOGA, a School of national standards has now come up with its multidimentional approach at Narasimha konda, 10 km. from Nellore Town.

SUPRAYOGA is a school that combines ~he Aesthetic and Academic aspects of esteemed institutions like 'RISHI VALLEY' & 'SHANTINIKETHAN'.

### SALIENT FEATURES



Hostel for Girls

- ☆ Swimming Pool and water sport facility
- ☆ Separate Play grounds for Cricket, Foot Ball Lawn Tennis, Basket Ball, Volley Ball etc.,
- ☆ Separate Hostels for boys and girls.
- ☆ Own Medical Unit.
- ☆ Nutritious and balanced food.
- ☆ Tight security arrangements.
- ☆ Highly Competent Staff.
- ☆ Studies through Audio-Visual aids
- ☆ Well furnished library.
- ☆ Well equipped labs.
- ☆ Computer Education.
- ☆ Yoga, Martial Arts, Dance, Music, Arts & Crafts etc.,



Hostel for Boys

**JOIN SUPRAYOGA – Make Education a meaningful yet joyous experience.**

For Application Form and Prospectus please contact :

"SUPRAYOGA INFORMATION CENTRE"
C/o Dr. C.V. Raman Educational Institutes, NELLORE.

"SUPRAYOGA RESIDENTIAL SCHOOL"
Narasimha konda, Nellore Rural, NELLORE (A.P.)

OR

Obtain prospectus by sending a D.D. of Rs.200/- Drawn at Nellore in favour of "CHAIRMAN, SUPRAYOGA RESIDENTIAL SCHOOL". PHONES : 328977, 323367

ROOPA ADS, Ph.323485.

**CLASSES TO COMMENCE IN MID JUNE.**

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Aruna Graphics, Nellore.